క్లుప్తంగా

సర్దార్ మృతి బాధాకరం

నడిగూడెం : మండల కేంద్రానికి చెందిన సీనియర్ టైలర్ సర్దార్ (65) అకాల మృతి బాధాకరమని సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్ అన్నారు. సోమవారం తెల్లవారుజామున సర్దార్ గుండెపోటుతో మృతి చెందారు. గౌరీశంకర్‌కు సర్దార్ చిన్ననాటి స్నేహితుడు. దీంతో ఆయన మృతదేహానికి గౌరీశంకర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు ఎండీ.ఖలీల్ అహ్మద్, జూలూరి వెంకటాచారి, యూసఫ్ ఉన్నారు.

తండాల్లో ఫీవర్ సర్వే

మఠంపల్లి : మండలంలోని పాతదొనబండతండా, కాల్వపల్లితండా, జామ్లాతండా, ఊమ్లాతండాలలో గ్రామ పంచాయతీ సిబ్బంది, ఆశా వర్కర్లు సోమవారం ఫీవర్ సర్వే చేపట్టారు. జ్వరంతో బాధపడుతున్న వారికి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, ఆశా వలంటీర్లు, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు

మునగాల : కొడుకులు లేని తండ్రికి కూతురే అన్నీ తానై తలకొరివి పెట్టింది. ఈ సంఘటన మునగాల మండల కేంద్రంలో సోమవారం జరిగింది. మునగాలకు చెందిన గుంజ ఎల్లయ్య(72) ఆదివారం బరాఖత్‌గూడెం శివారులో జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలయ్యాడు. కాగా మృతుడికి కుమారులు లేరు. ముగ్గురు కుమార్తెలు, భార్య ఉన్నారు. దీంతో ఎల్లయ్యకు పెద్ద కుమార్తె నాగమ్మ తలకొరివి పెట్టి అంత్యక్రియలు నిర్వహించింది.

బీజేపీ సభ్యత్వాలు నమోదు చేయించాలి

హుజూర్‌నగర్ : భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలందరూ సభ్యత్వం తీసుకోవాలని, ఇంటింటికీ వెళ్లి పార్టీ సభ్యత్వాలు నమోదు చేయించాలని పార్టీ జిల్లా కన్వీనర్ చల్లా శ్రీలతారెడ్డి అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్‌లోని బీజేపీ కార్యాలయంలో బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆ పార్టీ సభ్యత్వాల నమోదు కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ప్రతి కార్యకర్త ప్రతి పోలింగ్ బూత్‌లో కనీసం 200 మందిని బీజేపీ సభ్యులుగా చేర్పించాలని తెలిపారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి కొండ హరీష్, మండల అధ్యక్షుడు కుందూరు కోటిరెడ్డి, నాగరాజు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన గోపిక, శ్రీకృష్ణులు

'సాక్షి' ఆహ్వానానికి విశేష స్పందన వచ్చింది. శ్రీ కృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని చిన్నారులను గోపికలు, శ్రీ కృష్ణుడిగా అలంకరించి పంపించాలని తల్లిదండ్రులను కోరగా తమ బుజ్జాయిలను అందంగా ముస్తాబు చేసి ఫొటోలను వాట్సప్ చేశారు. చిన్నారులు వేషధారణలో అలరించారు.


దేవాన్ష్, కోదాడ


రోశిని, కోదాడ


భార్గవ్ రాముడు, లక్ష్మి, హుజూర్‌నగర్



వేదాన్ష్ నాయుడు, రేవూరు


దక్షిణ్య, మేళ్లచెరువు


దైవిక్, బేతవోలు


అర్చన, చెన్నారిగూడెం


భరత్, మునగాల


లేఖ్య అమోఘ, కోదాడ


దేవాన్షిక, గరిడేపల్లి


వర్షిత, వర్ధాపురం


గగన్‌రెడ్డి, ఆరాధ్య, గరిడేపల్లి


జోశ్విక్, కోదాడ


జీవన్, చెన్నారిగూడెం


టానిస్, కీతవారిగూడెం


హిమాన్ష్, కట్టకొమ్ముగూడెం


క్రిశాంత్, గంటవారిగూడెం


క్రిషిక నవిష్య, గంటవారిగూడెం


ఆద్య, కోదాడ


మోక్షజ్ఞన్ కోదాడ


మోక్షిత, మేళ్లచెరువు


సిద్ధార్థ్, గడ్డిపల్లి


స్మార్ట్ కిడ్స్ స్కూల్, కోదాడ


సుదీక్ష, మేళ్లచెరువు


అయాన్, లాస్యశ్రీ, హుజూర్‌నగర్


రుద్ర రుద్వీర్, ద్రితి, బేతవోలు


పాలకవీడులో..


శాన్విత, విన్షన్‌రెడ్డి, మేళ్లచెరువు


బాల శివాని, కోదాడ


మునగాల : రేపాలలో..

కళాకారులను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం

హుజూర్‌నగర్ : జానపద, రంగస్థల కళాకారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్ అన్నారు. హుజూర్‌నగర్‌లో రంగ స్థలం కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా నిర్వహించిన జానపద కళాకారుల ముగింపు సంబరాలు ఆదివారం అర్ధరాత్రి ముగిసాయి. ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాట్లాడారు. అంతకు ముందు హైదరాబాద్ కళాకారులు నిర్వహించిన శ్రీకృష్ణ నృత్య ప్రదర్శన, నియోజకవర్గ కళాకారులు సాదా వీరమణి, సత్యపాల్ ఇతర కళాకారులపై ప్రదర్శించిన పలనాటి యుద్ధం, రాయబారం సీన్, శ్రీశైల దేవస్థానం నటరాజ కళానికేతన్ ఆచార్యులు సాయికుమార్ ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శన, మాయల ఫకీర్ సంగు దృశ్య నాటిక ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేసింది. కళాకారులు దొంతగాని సత్యనారాయణ, ధర్మారి వెంకటేశ్వర్లు, జొన్నలగడ్డ గోవిందు, వీరబాబు, నాంజి, వినోద్, మణిదీప్, భద్రాచలం, సుకన్య, అఖిల, సీహెచ్.భిక్షం, జి.రమేష్, కె.శ్రీనివాస్, దామోదరాచార్యులు, సతీష్, బెంజిమెన్, రాము, శేఖర్, శాంతికుమారి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగన్నగౌడ్

పులిచింతల నుంచి ఒక గేటు ద్వారా నీటి విడుదల

హుజూర్‌నగర్ : పులిచింతల ప్రాజెక్టుకు సాగర్ నుంచి వస్తున్న ఇన్‌ఫ్లో స్వల్పంగా తగ్గి సోమవారం 29,920 క్యూసెక్కులుగా నమోదైంది. దీంతో ఒక క్రస్ట్ గేటును 1.20 మీటర్లు పైకెత్తి స్పిల్‌వే ద్వారా 17, 623 క్యూసెక్కుల నీటిని, విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ద్వారా 16 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 45.77 టీఎంసీలు కాగా ప్రస్తుతం 45.46 టీఎంసీల నీరు ఉంది. పూర్తి రిజర్వాయర్ నీటి మట్టం 53.34 మీటర్లు కాగా ప్రస్తుతం 53.28 మీటర్ల వరకు నీరు ఉంది. పాజెక్టులో 175 అడుగులకు గాను 174.80 అడుగుల వరకు నీరు ఉంది.

105 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి..

పులిచింతల ప్రాజెక్టులో అంతర్భాగంగా నిర్మించిన తెలంగాణ జెన్‌కోలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది. ఈ కేంద్రంలో నాలుగు యూనిట్ల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారు. 16 వేల క్యూసెక్కుల నీటిని వినియోగిస్తూ 105 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసి తెలంగాణ గ్రిడ్‌కు అనుసంధానం చేసినట్లు ప్రాజెక్టు ఎస్ఈ దేశ్యా నాయక్ తెలిపారు.

వైభవంగా నారసింహుడి నిత్యకల్యాణం

మఠంపల్లి: మట్టపల్లి క్షేత్రంలో సోమవారం శ్రీరాజ్యలక్ష్మీ చెంచులక్ష్మీ సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకల్యాణాన్ని అర్చకులు వైభవంగా నిర్వహించారు. ఆలయంలో సుప్రభాతసేవ, నిత్యహోమం, శ్రీస్వామి మూలవిరాట్‌కి పంచామృతాభిషేకం జరిపారు. శ్రీస్వామి అమ్మవార్లను వధూవరులుగా అలంకరించి ఎదుర్కోలు మహోత్సవం చేపట్టారు. అనంతరం కల్యాణ తంతు నిర్వహించారు. కాగా క్షేత్రంలోని శివాలయంలో శ్రీపార్వతీరామలింగేశ్వర స్వామికి ఏకాదశరుద్రాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, ఈఓ నవీన్‌కుమార్, అర్చకులు తూమాటి శ్రీనివాసాచార్యులు, పద్మనాభాచార్యులు, దుర్గాప్రసాద్‌శర్మ, లక్ష్మీనరసింహమూర్తి, ఆంజనేయాచార్యులు, వంశీక్రిష్ణమాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

నేడు, రేపు శ్రీకృష్ణాష్టమి వేడుకలు

మట్టపల్లి క్షేత్రంలో ఈ నెల 27, 28 తేదీల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు నిర్వహించనున్నట్లు ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈఓ నవీన్‌లు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా రెండు రోజుల పాటు ఉదయం, మధ్యాహ్నం, రాత్రి వివిధ ప్రత్యేక పూజలు, అభిషేకాలు, ఇతర కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. చివరి రోజు దేవాలయ ఆవరణలో ఉట్లు కొట్టే కార్యక్రమం ఉంటుందని తెలిపారు.


కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

నూతన కమిటీ ఎన్నిక

గరిడేపల్లి : మండల కేంద్రంలోని కృపా సన్నిధి ప్రేయర్ సెంటర్‌లో పాస్టర్స్ ఫెలోషిప్ నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల మాజీ అధ్యక్షుడు ముత్తయి అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా డి.యేసోబు, ఉపాధ్యక్షుడిగా కె.జోసఫ్, కార్యదర్శి ఎ.రమేష్, సహాయ కార్యదర్శి యోహాన్, కోశాధికారిగా ఐజక్ న్యూట్రన్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మోజస్‌పాల్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు సతీష్, కేజే ఉదయ్‌బాబు, మంద బెంజిమెన్, దయాకర్, పిలిఫ్, సామ్యుయేలు, ఇమ్మానుయేల్, పీటర్, కృపాదానం, జెకబ్, ఆమోసు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

హుజూర్‌నగర్ : పట్టణంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను హుజూర్‌నగర్ ఇస్కాన్ భక్తబృందం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పురవీధులలో భక్తి గీతాలు ఆలపిస్తూ ర్యాలీ నిర్వహించారు. టౌన్ హాల్‌లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో చిన్నారులు శ్రీకష్ణుడు, గోపికల వేషధారణలో ఆకట్టుకున్నారు. సాకేత్‌కుమార్, రమేష్, రాంప్రసాద్, గోపాలకృష్ణ, కవిత, వెంకటరమణ, మహిళలు చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రేపాలలో..

మునగాల : మండలంలోని రేపాలలో గల శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయం, మండల కేంద్రంలోని శ్రీరామలింగేశ్వర హనుమాన్ ఆలయం ఆవరణలో సోమవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉట్లు కొట్టే కార్యక్రమం నిర్వహించారు.

రఘునాథపాలెంలో..

మఠంపల్లి : మండలంలోని రఘునాథపాలెంలో గల శ్రీకోదండరామస్వామి దేవాలయంలో సోమవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. శ్రీస్వామి వారిని శ్రీకృష్ణుని అలంకారంలో గ్రామోత్సవం గావించారు. ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని సందడిగా నిర్వహించారు. గ్రామ పెద్దలు పందిరి పుల్లారెడ్డి, నరసింహారెడ్డి, అర్చకులు, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ దంపతులకు సన్మానం..

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డ గ్రామ పంచాయతీ పరిధిలో గల మాచవరంలో శ్రీఆంజనేయస్వామి దేవాలయంలో సోమవారం శ్రీరామాంజనేయ ఆసరా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్‌లు అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్, రాధికా దేశ్‌ముఖ్ దంపతులను కళాకారులు, సంస్థ సభ్యులు గజమాలతో సన్మానించి, కృష్ణాష్టమి పురస్కారం అందజేశారు. కార్యక్రమంలో కళా సంస్థ చైర్మన్ చిమట సైదులు, వైస్ చైర్మన్ మాడుగుల చినమల్లయ్య, కళాకారులు, సభ్యులు గోపాలం, మట్టపల్లి, గోపి, మాదవి, సునిత, శ్రీనివాసరావు, వీరబాబు, చంద్రయ్య, ఉపేంద్రాచారి తదితరులు ఉన్నారు.

త్రైత సిద్ధాంతం ఆధ్వర్యంలో..

హుజూర్‌నగర్ : పట్టణంలో త్రైత సిద్ధాంతం ఆధ్వర్యంలో సోమవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. శ్రీకృష్ణుని విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

అంగన్‌వాడీ కేంద్రంలో..

మునగాల : మండల కేంద్రంలోని నాల్గవ అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ గన్నవరపు సంధ్యారాణి, ఆయా షేక్ రేష్మా, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

చిలుకూరు మండలంలో..

చిలుకూరు : మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో, పలు పాఠశాలల్లో సోమవారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిలుకూరు చెన్నకేశవ ఆలయం వద్ద కృష్ణాష్టమి వేడుకలను ఆలయ పూజారి సిరికొండ అనంతకృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సత్యనారాయణ, ప్రిన్సిపాల్ ఉపేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


హుజూర్‌నగర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న ఇస్కాన్ బృందం


మునగాల : రేపాలలో ఉట్లు కొడుతున్న యువకులు


చిలుకూరు : గ్లోబస్ ఇంటర్నేషనల్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు


హుజూర్‌నగర్ రూరల్ : మాజీ సర్పంచ్ దంపతులను సన్మానిస్తున్న సంస్థ సభ్యులు


మఠంపల్లి : శ్రీకోదండరామస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న అర్చకులు, గ్రామస్తులు


మునగాల : మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో..

మదర్ థెరిస్సా సేవలు మరువలేనివి

కోదాడరూరల్ : పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు మదర్ థెరిస్సా చేసిన సేవలు మరువలేనివని పలువురు నాయకులు అన్నారు. సోమవారం కోదాడ మండలంలోని గణపవరంలో గల గ్రంథాలయంలో మదర్ థెరిస్సా జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ వెంకటేశ్వర్లు, గ్రామస్తులు ఇర్ల నర్సిరెడ్డి, పోశం కొండలు, బండి చిన్నకోటయ్య, కొండా నరసింహారావు, గూడెపు రామారావు, వెంకటాచారి, వెంకటేశ్వర్లు, తిరపయ్య తదితరులు ఉన్నారు.

బాప్టిస్ట్ చర్చిలో..

కోదాడరూరల్ : కోదాడ పట్టణంలోని నయానగర్‌లో గల బాప్టిస్ట్ చర్చి ఆవరణలో యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం భారత రత్న మదర్ థెరిస్సా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అసోసియేషన్ అధ్యక్షుడు రెవ డాక్టర్ ఏసయ్య, మున్సిపల్ కోఆప్షన్ సభ్యురాలు జానకి, శ్రీనివాసగౌడ్, అబ్రహం, సుందర్‌రావు, ఆనంద్‌నాయక్, రాజేష్, ప్రభుదాస్ తదితరులు ఉన్నారు.

శుభోదయ యువజన సంఘం ఆధ్వర్యంలో..

మఠంపల్లి : మండల కేంద్రంలో శుభోదయ యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం మదర్ థెరిస్సా 114వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శుభోదయ సంఘం భవనం వద్ద గల మదర్ థెరిస్సా విగ్రహానికి శుభవార్త చర్చి ఫాదర్ మార్టిన్ పసల, మాజీ సర్పంచ్ ఆదూరి స్రవంతికిషోర్‌రెడ్డిలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శుభోదయ యువజన సంఘం అధ్యక్షుడు గాదె జయభారత్ రెడ్డి, ఉపాధ్యక్షుడు గాదె పవన్‌రెడ్డి, సభ్యులు తానం బాల్‌రెడ్డి, రాజేష్‌రెడ్డి, దిలీప్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, అభిలాష్‌రెడ్డి, జీవన్‌రెడ్డి, శివ, లింగయ్య, క్రాంతికుమార్, జోసెఫ్, ఆంతోనిరెడ్డి, ఆనందరెడ్డి, గాదె సుజాత తదితరులు పాల్గొన్నారు.


మఠంపల్లిలో మదర్ థెరిస్సా విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఫాదర్, తదితరులు


కోదాడరూరల్ : మదర్ థెరిస్సా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న క్రైస్తవులు

దొడ్డా సక్కుబాయమ్మకు నివాళి

చిలుకూరు : సీపీఐ సీనియర్ నాయకురాలు, స్వాతంత్ర్య సమరయోధుడు దొడ్డా నారాయణరావు సతీమణి సుక్కుబాయమ్మ ఆశయ సాధనకు కృషి చేస్తామని సీపీఎం రాష్ట్ర నాయకురాలు మల్లు లక్ష్మి, సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు. సోమవారం చిలుకూరులో దొడ్డా నారాయణరావు ఇంట్లో సక్కుబాయమ్మ చిత్రపటానికి వారు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు మేదరమట్ల వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి నాగాటి రాములు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అనసూర్యమ్మ త్యాగాలు మరువలేనివి

మునగాల : మండలంలో సీపీఎం పురోభివృద్ధి కోసం ముదిరెడ్డి అనసూర్యమ్మ చేసిన కృషి, త్యాగం మరువలేనిదని పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు. మండలంలోని నర్సింహుల గూడెంలో ఇటీవల అనారోగ్యానికి గురై మృతిచెందిన ముదిరెడ్డి అనసూర్యమ్మ కుటుంబాన్ని ఆమె సోమవారం పరామర్శించారు. తొలుత ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కోట గోపి, మండల కార్యదర్శి చందా చంద్రయ్య, గ్రామ కార్యదర్శి జూలకంటి కొండారెడ్డి, మారం వెంకటరెడ్డి, ముదిరెడ్డి విద్యాసాగర్‌రెడ్డి, బోళ్ల శోభ, సాయి తేజ, సూర్యతేజ, చిన్నగోపి, తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరు : దొడ్డా సక్కుబాయమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మల్లు లక్ష్మి, సీపీఎం నాయకులు